News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :222 | ఖమ్మం | బుధవారం, సెప్టెంబర్ 16, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## పరస్పర సున్నితత్వం పాటించాలి

- జిన్‌పింగ్‌తో భేటీలో భారత్ ఆందోళనలు ప్రస్తావించిన ప్రధాని మోదీ
- బ్రిక్స్ సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రధాని మోదీ భేటీ
- పరస్పర గౌరవం, ప్రయోజనం, సున్నితత్వం అవసరమని మోదీ స్పష్టీకరణ
- భారత్ ఆందోళనలను జిన్‌పింగ్ దృష్టికి తీసుకెళ్లిన ప్రధానమంత్రి
- శత్రువులుగా కాదు, భాగస్వాములుగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు చైనా వెల్లడి



## యూపీఐ పై వడ్డన!

- ఉచిత లావాదేవీల విధానానికి కేంద్రం చెల్లుచీటీ.. వ్యాపారులపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధింపు
- వ్యక్తుల నుంచి వ్యాపారులకు రూ. 2 వేలకుపైగా యూపీఐ చెల్లింపులపై 0.4 శాతం చార్జీ
- రూ. 75 వేలు మించిన యూపీఐ చెల్లింపులపై ఎండీఆర్ గరిష్ఠంగా రూ. 300గా ఖరారు
- రైల్వే, బెలికం, బీమా, ఇంధన రంగాలకు రూ. 2 వేలకుపైగా జరిపే చెల్లింపులపై రూ. 5 చార్జీ
- వ్యక్తుల మధ్య జరిగే యూపీఐ లావాదేవీలు, చిరు వ్యాపారులకు మాత్రం ఉచితం
- ఎండీఆర్‌ను కస్టమర్ల నుంచి వసూలు చేయరాదని.. వ్యాపారులే భరించాలని స్పష్టీకరణ
- అక్టోబర్ 15 నుంచి అమల్లోకి.. కేంద్ర ఆర్థిక శాఖ నోటిఫికేషన్

## 22-ఏ నిషేధిత భూముల జాబితాపై
# ప్రభుత్వం కసరత్తు

- నేడు అసెంబ్లీలో చర్చించేందుకు సిద్ధం
- అందుబాటులో ఉన్న మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం
- అసెంబ్లీలో కొనసాగనున్న చర్చలో 22ఏపై స్పష్టత ఇచ్చేందుకు సీఎం సిద్ధమైనట్లు తెలుస్తోంది.
- భూముల రిజిస్ట్రేషన్ల విషయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపైనా సమాలోచనలు చేసినట్లు సమాచారం




హైదరాబాద్

22-ఏ నిషేధిత భూముల జాబితాపై తెలంగాణ ప్రభుత్వం కీలక కసరత్తు చేస్తోంది. రేపు అసెంబ్లీలో 22-ఏ భూముల అంశంపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం ఇవ్వనున్నందున సీఎం పలువురు మంత్రులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ ఎంసీహెచ్‌ఆర్డీ క్యాంపు కార్యాలయంలో జరుగుతున్న ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. 22-ఏ జాబితాలో ఉన్న భూముల విషయంలో ప్రజలు, భూయజమానులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. నిషేధిత జాబితాలో ఉన్న భూములను పరిశీలించి అర్హమైన భూములను జాబితా నుంచి తొలగించడం, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించే - మిగతా 3లో



## పాక్‌కు ఇలాంటి జిమ్మిక్కులు కొత్తేం కాదు

- మసూద్ అజర్ రివార్డ్‌పై భారత్?
- జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజర్‌పై రూ.70 లక్షల బహుమతి ప్రకటించిన పాక్
- ఇలాంటి ప్రకటనలు గతంలోనూ చూశామన్న భారత్
- ఉగ్రవాదంపై పాక్ కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టీకరణ



## మోదీ మళ్లీ రాజీపడ్డారు

- అమెరికా ఒత్తిడికి లొంగిపోయారు
- యూపీఐ ఛార్జీలపై కాంగ్రెస్ ఫైర్
- యూపీఐ చార్జీల విషయంలో కేంద్రంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు
- రూ. 2 వేల వరకు యూపీఐ లావాదేవీలకే ఫీజు మినహాయింపు ఎందుకని ఖర్గే ప్రశ్న
- అమెరికా ఒత్తిడికి మోదీ తలొగ్గారన్న రాహుల్



## 22ఏ అక్రమాలపై న్యాయ విచారణ జరపాలి

- కేవలం 'సారీ'తో సరిపెట్టిన రెవెన్యూ మంత్రి : కేటీఆర్
- 30 శాతం కమీషన్ల కోసం చిల్లర ప్రయత్నాలు మానుకోవాలి
- ధరణి రక్షణ కవచం.. ఇప్పుడు 'భూభారతి కాదు..
- భూ 'హారతి' అసైన్డ్ భూములపై ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ, ఎస్టీలకు యాజమాన్య హక్కులు కల్పించాలి
- అసైన్డ్ భూములపై హామీ నిలబెట్టుకోవాలి.

## ఆ భవనాల పునరుద్ధరణకు
# సాయం చేయండి

- ప్రిన్స్ ఆగా ఖాన్-5ను కోరిన సీఎం
- ఆగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉంది
- వీరి ఆధ్వర్యంలోనే మండలి భవనం పునరుద్ధరించినట్లు వివరణ
- సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణకు సాయం
- 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం
- మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు



హైదరాబాద్

మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణకు సహకరించాలని అగాఖాన్ ఫౌండేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్ తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగాఖాన్-5తో సీఎం సమావేశం అయ్యారు. అగాఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందన్న రేవంత్ రెడ్డి కుతుబ్ షాహీ టూంబ్స్ వంటి వారసత్వ సంపద పునరుద్ధరణలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అగాఖాన్ ఫౌండేషన్ సహకారంతో ఇటీవలే శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకున్నామని గుర్తు చేసుకున్నారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో కొత్త భవనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. - మిగతా 3లో



## మనం ఇంకా సిద్ధం కాలేదు..
## ఏఐ అభివృద్ధి వేగాన్ని తగ్గించాలి

- బిల్ గేట్స్ అనూహ్య వ్యాఖ్యలు
- ఏఐ వృద్ధి నియంత్రణ అవసరమని పిలుపునిచ్చిన బిల్ గేట్స్
- ఇంతటి భారీ మార్పుకు మనం సిద్ధంగా లేమని వ్యాఖ్య
- సైబర్ దాడుల ముప్పు పొంచి ఉందని హెచ్చరిక
- ఏఐపై ఆందోళన వ్యక్తం చేసిన ఎలాన్ మస్క్, శామ్ ఆల్ట్‌మన్
- సమానత్వం కోసం ఏఐపై 1 బిలియన్ డాలర్లు కేటాయించిన గేట్స్ ఫౌండేషన్

## అంతరిక్షంలో అమెరికా ఆయుధాలు.. తీవ్రంగా స్పందించిన చైనా

- అంతరిక్షంలో ఆయుధాలు మోహరించడంపై అమెరికాను తీవ్రంగా విమర్శించిన చైనా
- తమ వద్ద కక్ష్యలో ఆయుధాలు ఉన్నాయని అమెరికా అంగీకరించిన నేపథ్యంలో ఈ పరిణామం
- అంతరిక్షంలో సైనిక కార్యకలాపాలు ఆపాలని వాషింగ్టన్‌కు బీజింగ్ డిమాండ్
- స్పేస్‌లో ఆయుధ పోటీని తాము వ్యతిరేకిస్తున్నామని చైనా విదేశాంగ శాఖ స్పష్టం
- చైనా, రష్యాలు కూడా అంతరిక్ష ఆయుధాలను అభివృద్ధి చేస్తున్నాయని ఆందోళన



# 22ఏ అక్రమాలపై న్యాయ విచారణ జరపాలి

ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. 30 శాతం కమీషన్ల కోసం చిల్లర ప్రయత్నాలు మానుకోవాలి. బేషరతుగా క్షమాపణ చెప్పి కాలనీలు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లను జాబితా నుంచి తొలగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.ఎన్నికల ప్రచారం చూడండి

ఢిల్లీలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్లిన కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ధరణి రక్షణ కవచం.. ఇప్పుడు 'భూభారతి కాదు.. భూ హారతి' అసైన్డ్ భూములపై ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ, ఎస్టీలకు యాజమాన్య హక్కులు కల్పించాలన్నారు. ప్రభుత్వం చేసిన తప్పులకు ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారు. రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది.. అన్ని అక్రమాలు వెలుగులోకి తెస్తాం.

22ఏ కింద లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టి దోపిడీకి పాల్పడుతున్నారని, 30 శాతం కమిషన్ల కోసం చేస్తున్న చిల్లర ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. 22ఏ అంశంపై అసెంబ్లీలో ప్రభుత్వం సరైన సమాధానం ఇస్తుందని ఆశించామని, అయితే రెవెన్యూ మంత్రి కేవలం 'సారీ'తో సరిపెట్టారని కేటీఆర్ అన్నారు. 'తప్పు చేసింది అధికారులు కాదు.. ప్రభుత్వమే. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా అధికారులపై నెపం నెట్టడం సరికాదు' అని అన్నారు.ప్రభుత్వ నిర్ణయాలు తెలుసుకోండి

ప్రజలు తమ కష్టార్జితంతో కొనుగోలు చేసిన కాలనీలు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లను నిషేధిత జాబితాలో చేర్చినట్లయితే వాటిని బేషరతుగా తొలగించి, బాధితులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**ధరణి రక్షణ కవచం..**

ధరణి వ్యవస్థ ప్రజల ఆస్తులకు రక్షణ కవచంలా ఉండేదని



కేటీఆర్ పేర్కొన్నారు. యజమాని వేలిముద్ర లేకుండా ఆస్తి బదిలీ చేయడం సాధ్యం కాని విధంగా భద్రత ఉండేదన్నారు. ప్రస్తుతం యజమానులకు తెలియకుండానే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, ఆస్తులు నిషేధిత జాబితాలోకి వెళుతున్నాయని ఆరోపించారు. 'ఇది భూభారతి కాదు.. భూ హారతి' అని వ్యాఖ్యానించారు. అన్ని అడ్డగోలు చర్యలను నిలిపివేసి, ప్రజల యాజమాన్య హక్కులను రక్షణ కల్పించేలా యథాతథ పరిస్థితిని పునరుద్ధరించాలని కోరారు.

**అసైన్డ్ భూములపై హామీ నిలబెట్టుకోవాలి..**

అసైన్డ్ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని ఇచ్చిన హామీని ఇప్పుడు అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేసి, వారికి యాజమాన్య హక్కులు కల్పించాలని అన్నారు.రాజకీయ వార్తలు చదవండి

అసైన్డ్ భూములకు పట్టాలిచ్చే పేరుతో ముందుగానే ఒప్పందాలు జరుగుతున్నాయన్న అనుమానాలు ఉన్నాయని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి పథకం వెనుక అక్రమాలు ఉన్నాయన్న తమ ఆరోపణలు భవిష్యత్తులో వెలుగులోకి వస్తాయని అన్నారు. 'రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది. తప్పు చేసిన వారిని వదిలిపెట్టం' అని పేర్కొన్నారు.ల ప్రధాన ప్రతిపక్షాన్ని సభ నుంచి బయటకు పంపారుప్రజాస్వామ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా నిరసన తెలిపే హక్కు తమకుందని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ సభ్యులు అనని మాటలను అంటగట్టి, సభ నుంచి బయటకు పంపారని ఆరోపించారు. ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అంశాల నుంచి తప్పించుకునేందుకే తమను సస్పెండ్ చేసిందన్నారు. 'సస్పెండ్ చేసినప్పటికీ మేము ప్రజల్లోనే ఉన్నాం. ప్రజా సమస్యలను ఎత్తిచూపుతూనే ఉంటాం. 22ఏ అంశమైనా, ప్రజల భూముల సమస్యలైనా ప్రజల మధ్యకు తీసుకెళ్తాం' అని కేటీఆర్ అన్నారు.

**22ఏ పై న్యాయ విచారణకు స్వాగతం..**

22ఏ వ్యవహారంపై జ్యుడీషియల్ ఎంక్వైరీ జరిగితే అందరికీ మంచిదేనని కేటీఆర్ అన్నారు. 'తప్పు చేసింది ప్రభుత్వం.. శిక్ష అనుభవిస్తున్నది ప్రజలు' అని వ్యాఖ్యానించారు. నిషేధిత జాబితాలో ఆస్తులను చేర్చడం ద్వారా ప్రజల యాజమాన్య హక్కులను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ఇవాళ తప్పించుకున్నా రేపు తప్పించుకోలేరని హెచ్చరించారు. పోలీసులపై నమ్మకం లేదు.. న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ ఇంటిపై దాడి ఘటనను ప్రస్తావిస్తూ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తమ సిబ్బందిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి అక్కడే కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల కంటే హీనంగా పనిచేస్తున్నారని విమర్శించారు.'పోలీసులను నమ్ముకుంటే న్యాయం దొరకదనే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నాం. న్యాయస్థానంలో తప్పకుండా న్యాయం దొరుకుతుందని ఆశిస్తున్నాం' అని కేటీఆర్ అన్నారు.ఎన్నికల ప్రచారం చూడండి కామన్ సివిల్ కోడ్‌పై ఇప్పుడే నిర్ణయం చెప్పాల్సిన అవసరం లేదని, అలాంటి ప్రతిపాదన వచ్చినప్పుడు పార్టీ నాయకత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కేటీఆర్ తెలిపారు.

## ఆ భవనాల పునరుద్ధరణకు సాయం చేయండి

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం ఉన్న ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని వారసత్వ సంపదగా తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు చెప్పారు. మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, నైట్ ఎకానమీ కోసం తీర్చిదిద్దుతామని వివరించారు.

**30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం**

డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని తప్పకుండా హాజరు కావాలని ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. 100కు పైగా దేశాల ప్రతినిధులు సదస్సుకు హాజరవుతారని చెప్పారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు రేవంత్ రెడ్డి చెప్పారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని, నెట్-జీరో సిటీగా ఉండబోతుందని పేర్కొన్నారు.

**15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఏర్పాటు చేస్తున్నాం**

రాజీవ్ గాంధీ ఎయిర్‌పోర్టుకు 20 నిమిషాల దూరంలో ఫ్యూచర్ సిటీ ఉంటుందని రేవంత్ రెడ్డి వెల్లడించారు. సింగపూర్‌కు చెందిన కంపెనీ ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తోందని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఏర్పాటు చేస్తున్నామని, అమెజాన్ వంటి సంస్థలు ఇప్పటికే తమ కార్యకలాపాలను ప్రారంభించినట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రిన్స్ రహీమ్ అగాఖాన్-5కు వివరించారు.

## 22-ఏ నిషేధిత భూముల జాబితాపై ప్రభుత్వం కసరత్తు

-మొదటిపేజీ తరువాయి

మార్గాలపై మంత్రులతో సీఎం చర్చించినట్లు సమాచారం. అదేవిధంగా భూముల రిజిస్ట్రేషన్ల విషయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపైనా సమాలోచనలు చేసినట్లు సమాచారం. నేటి అసెంబ్లీ చర్చలో ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని వెల్లడించేలా ఇప్పటికే వివిధ శాఖల నుంచి అందిన సమాచారం, 22-ఏ భూములకు సంబంధించిన వివరాలను సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. మంత్రుల నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటూ అసెంబ్లీలో ఇవ్వాల్సిన సమాధానంపై తుది కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద 22-ఏ నిషేధిత భూముల జాబితా ప్రక్షాళన, భూ యజమానుల సమస్యల పరిష్కారం, రిజిస్ట్రేషన్లకు ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించే అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించింది.

గతంలో 22ఏ భూముల విషయంలో జరిగిన పరిణామాలు, ప్రస్తుతం ఉన్న సమస్యలు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సభలో వివరించే అవకాశం ఉంది. అదే విధంగా అసెంబ్లీలో 22ఏ అంశాన్ని ఎలా ప్రస్తావించాలి, ప్రతిపక్షాల విమర్శలకు ఏ విధంగా సమాధానం ఇవ్వాలనే దానిపైనా మంత్రులతో చర్చించినట్లు తెలుస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న భూ అక్రమాల అంశాన్ని కూడా రేపు సభలో ప్రస్తావించాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది. 22ఏ భూముల వ్యవహారంలో అసలు సమస్యకు కారణాలేంటి? గతంలో భూముల కేటాయింపులు, రిజిస్ట్రేషన్లు ఎలా జరిగాయి? ఎవరి హయాంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు? అనే అంశాలను సభా వేదికగా సీఎం వివరించే అవకాశం ఉంది.

మొత్తంగా 22ఏ భూముల అంశంపై నేటి అసెంబ్లీ చర్చకు ముందే రేవంత్ రెడ్డి మంత్రులతో కసరత్తు చేసినట్లు సమాచారం. ఒకవైపు ప్రభుత్వ నిర్ణయంపై స్పష్టత ఇవ్వడంతోపాటు, మరోవైపు నిజంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్యులకు వెసులుబాటు కల్పించేలా పరిష్కార మార్గాలను అన్వేషించినట్లు తెలుస్తోంది.

# నామినేటెడ్ పోస్టులలో సోషల్ ఇంజనీరింగ్

**హైదరాబాద్ :** తెలంగాణలో ఏడాదిపాటు కేబినెట్ విస్తరణ అంశం హాట్ టాపిక్‌గా ఉండేది. ఈ క్రమంలో మహమ్మద్, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలను కొన్ని నెలల కిందట మంత్రి పదవులు వరించాయి. అయినా మరో ముగ్గురికి కేబినెట్ బెర్త్ ఇవ్వడానికి అవకాశం ఉండటంతో తెలంగాణలో కాంగ్రెస్ నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ప్రయత్నాలు చేస్తుంటారు. తాజాగా మంత్రి కొండా సురేఖను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేశారు. ఈ క్రమంలో నామినేటెడ్ పదవుల భర్తీ అంశం తెరపైకి వచ్చింది.తెలంగాణలో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. సెప్టెంబర్ నెలాఖరు నాటికి సుమారు 50 కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్ల పదవులను భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తోంది. ఈ మేరకు సిద్ధం చేసిన అభ్యర్థుల జాబితాను సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఏఐసీసీ రాష్ట్ర ఇంఛార్జి మీనాక్షి నటరాజన్‌కు పంపనున్నారు. వారి నుంచి ఆమోదం లభిస్తే అధికారిక ప్రకటన వెలువడనుందని తెలిసిందే. 2024 జులైలో రెండేళ్ల పదవీకాలంతో నియమితులైన పలువురు నేతల పదవీకాలం ఈ ఏడాది జులైతో ముగియగా, మరికొందరికి అవకాశాలు కల్పించారు. అయితే పదవులు పొందిన కొందరు నాయకులు పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా వ్యవహరించడం లేదని పీసీసీ అంతర్గత సమీక్షలో అసంతృప్తి వ్యక్తమైనట్లు తెలుస్తోంది. ఇలాంటి వారికి మళ్లీ అవకాశం ఇవ్వకూడదని, పార్టీని బలోపేతం చేస్తూ ప్రజల మధ్య ఉంటున్న నేతలకు ఛాన్స్ ఇచ్చేందుకు పీసీసీ, ఏఐసీసీ కీలక నిర్ణయాలు తీసుకోనుంది. మరోసారి తమకే ఛాన్స్ ఇవ్వాలని ఆ నేతలు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల ద్వారా అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తున్నారు.



కానీ పార్టీ కోసం శ్రమించే వారికే పదవులు ఇవ్వాలని భావిస్తోంది.నామినేటెడ్ పదవుల భర్తీలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఏఐసీసీ మార్గదర్శకాలు జారీ చేసింది. ఎస్సీ వర్గీకరణ అమలుతో తమ జనాభా నిష్పత్తికి అనుగుణంగా పదవులు కేటాయించాలని మాదిగ సామాజికవర్గ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ కులగణన నివేదికల ఆధారంగా గతంలో పెద్దగా ప్రాతినిధ్యం దక్కని కులాలకు ప్రాధాన్యమివ్వనున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం శ్రమించిన నేతల జాబితాలను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రుల నుంచి తెప్పించుకుని వారికి అవకాశం కల్పిస్తామని పీసీసీ వర్గాలు తెలిపాయి. కాగా, జులైలో పదవీకాలం పూర్తయిన నిర్మలా జగ్గారెడ్డి, పటేల్ రమేశ్‌రెడ్డి, శివసేనారెడ్డి, మెట్టు సాయికుమార్, ఈరవత్రి అనిల్, బెల్లయ్య నాయక్, ప్రీతం, మల్‌రెడ్డి రాంరెడ్డి, నూతి శ్రీకాంత్ వంటి వారికి మరోసారి అవకాశం ఇవ్వడంపై ప్రతిపాదనలు ఉన్నాయి. శివసేనారెడ్డికి ఎమ్మెల్సీ టికెట్ రాకపోతే కనుక తిరిగి నామినేటెడ్ పదవి కన్ఫామ్ అని పార్టీలో వినిపిస్తోంది. పలువురు నాయకులు తొలిసారి పదవులు దక్కించుకోనున్నారు.

## గులాబీ వైపు..దానం చూపు



**హైదరాబాద్ :** హైదరాబాద్ రాజకీయాల్లో సీనియర్ నాయకుడు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహార శైలి ఇప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న దానం, గడిచిన కొన్ని రోజులుగా అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపైనే బహిరంగంగా అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక డ్రా కార్యక్రమంలో తనకు కనీసం సమాచారం ఇవ్వలేదని ప్రోటోకాల్ రచ్చ చేయడం, అసెంబ్లీ సాక్షిగా తన స్నేహితుడు పరిశ్రమ పెట్టడానికి ముందుకొచ్చినా ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడటం రాజకీయ వర్గాలను తీవ్ర ఆశ్చర్యానికి గురిచేసింది. దీనికి తోడు మాజీ సీఎం కేసీఆర్ పాలనను, ఆయన విజన్‌ను పొగుడుతూ కామెంట్లు చేయడం చూస్తుంటే.. దానం నాగేందర్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారనే ప్రచారం జోరందుకుంది.కాంగ్రెస్‌లో చేరి తనకు దక్కిందేమీ లేదనే తీవ్ర తీవ్ర నైరాశ్యంలో దానం ఉన్నట్లు ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన తర్వాత, ఆయనకు మంత్రివర్గంలో చోటు దక్కుతుందనే ప్రచారం జరిగింది. అయితే డిగ్రేడ్ ఇమేజ్, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు ముప్పు కత్తిలా వేలాడుతుండటం, హైదరాబాద్ కాంగ్రెస్ రాజకీయాల్లో సొంత పార్టీ నేతల నుంచే వస్తున్న ఆధిపత్య పోరుతో దానం తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. కాంగ్రెస్‌లో ఉండి సాధించేది ఏమీ లేకపోగా, నియోజకవర్గంలోనూ పట్టు కోల్పోయే ప్రమాదం ఉందనే భావనతోనే ఆయన తిరిగి పాత గూటికి వెళ్లేందుకు సంకేతాలు ఇస్తున్నారనే విశ్లేషణలు ఉన్నాయి.

అయితే, ఇక్కడ అసలైన ట్విస్ట్ ఏంటంటే.. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దానం నాగేందర్‌ను మళ్లీ పార్టీలోకి ఆహ్వానిస్తారా లేదా అనేది? 2023 ఎన్నికల తర్వాత పార్టీ మారిన ఎమ్మెల్యేలలో దానం నాగేందర్ మొదటి వరుసలో ఉన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలోకి వెళ్లగానే మరోలా మారిన నేతలను తిరిగి చేర్చుకుంటే పార్టీ క్యాడర్‌కు ఎలాంటి సంకేతాలు వెళ్తాయనే ఆలోచన బీఆర్ఎస్ అధిష్ఠానంలో ఉంది. దానం లాయలిటీ పై కేసీఆర్‌కు ఏమాత్రం గురి లేకపోతే, ఆయనను కనీసం ఫార్మ్‌హౌస్‌లోకి కూడా రానివ్వరనే అభిప్రాయం ఉంది.మరో కోణంలో చూస్తే బీఆర్ఎస్‌కు హైదరాబాద్‌లో బలమైన మాస్ లీడర్ల అవసరం ఉంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దానం నాగేందర్‌కు దశాబ్దాలుగా సొంత క్యాడర్ ఉంది. నగరంలో బీఆర్ఎస్ బలాన్ని నిలబెట్టుకోవడానికి, బిసి సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేతగా దానం సేవలు ఉపయోగపడతాయని గులాబీ దళం భావిస్తే ఆయనకు తలుపులు తెరిచే అవకాశాలు లేకపోలేదు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిఫెన్స్‌లో పడేయడానికి దానం లాంటి నేత తిరుగుబాట పట్టడం బీఆర్ఎస్‌కు రాజకీయంగా పెద్ద విజయం అవుతుంది. ఖైరతాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నాయకత్వం కూడా ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోంది. ఒకవేళ దానం మళ్లీ పార్టీలోకి వస్తే, ఇన్నాళ్లూ ఆయనను విమర్శించిన స్థానిక బీఆర్ఎస్ నేతలు ఆయనతో కలసి పనిచేస్తారా అనేది మరో సవాలు. కాంగ్రెస్‌లో ఇమడలేక, ప్రభుత్వ తీరుపై అసహనంతో ఉన్న దానం నాగేందర్ బీఆర్ఎస్ వైపు వంగి చూడటం హైదరాబాద్ రాజకీయాల్లో పెద్ద ప్రకంపనలు సృష్టిస్తోంది. కేసీఆర్ మనసు కరిగి దానంకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారా లేక నమ్మకం లేని నేత అని పక్కన పెడతారా అనేది మరికొద్ది రోజుల్లో తేలనుంది.

# ఫ్యూచర్ సిటీ వర్సెస్ ఫార్మా సిటీ

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు ఇప్పుడు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య తీవ్రస్థాయి రాజకీయ సమరానికి వేదికగా మారింది. అంతర్జాతీయ వేదికలపై, అమెరికా, దక్షిణ కొరియా పర్యటనల్లో గ్లోబల్ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తూ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు ఫ్యూచర్ సిటీని మణిహారంగా మార్చేందుకు రేవంత్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయితే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం.. ఫ్యూచర్ సిటీకి అసలు భవిష్యత్తే లేదు, బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఈ ప్రాజెక్టును రద్దు చేస్తాం, ఎవరూ పెట్టుబడులు పెట్టవద్దు అని ఓపెన్ వార్నింగ్ ఇవ్వడం రాష్ట్ర పారిశ్రామిక, రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలాన్ని రేపుతోంది.కేటీఆర్ విసురుతున్న ప్రధాన అస్త్రం వెనుక చట్టపరమైన సవాలు ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముచ్చర్ల ప్రాంతంలో దాదాపు 14,000 ఎకరాల భూమిని హైదరాబాద్ ఫార్మా సిటీ కోసం రైతులకు పరిహారమిచ్చి సేకరించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం.. ఒక నిర్దిష్ట ప్రభుత్వ లేదా పబ్లిక్ ప్రయోజనం కోసం సేకరించిన భూమిని, ఆ ప్రయోజనానికి వాడకుండా రియల్ ఎస్టేట్ రంగానికి లేదా ఇతర వాణిజ్య అవసరాలకు మళ్లించడం చట్టరీత్యా చెల్లదు. ఫార్మా సిటీని రద్దు చేసి, అదే భూమిలో సీఎం తన కుటుంబ సభ్యులు, అస్మదీయుల లబ్ధి కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు అనేది కేటీఆర్ చేస్తున్న ప్రధాన ఆరోపణచట్టపరమైన పాయింట్లు పక్కనబెడితే, పారిశ్రామికంగా కేటీఆర్ వ్యాఖ్యల్లో నిపుణులు కూడా కొన్ని హెచ్చరికలను గమనిస్తున్నారు. ఏదేని ఒక ప్రాజెక్టుపై కోర్టుల్లో చిక్కుముళ్ళు పడినా, భూసేకరణ చెల్లదని రైతులు కోర్టును ఆశ్రయించినా ఆ పెట్టుబడుల భవిష్యత్తు ప్రమాదంలో



పడుతుంది. ఇటీవల కేటీఆర్ తుక్కుగూడ, రావిర్యాల పరిసరాల్లో పర్యటించి, టెస్సెరాక్ట్ అడ్వాన్స్డ్ సిస్టమ్స్ వంటి సంస్థలకు తక్కువ ధరకు భూకేటాయింపులు జరిగాయని ఆరోపిస్తూ నేరుగా భూములను సందర్శించడం ద్వారా ఇన్వెస్టర్లలో ఆందోళన రేకెత్తించే ప్రయత్నం చేశారు. ఏ బహుళజాతి కంపెనీ అయినా స్థిరమైన విధానాలు, న్యాయపరమైన చిక్కులు లేని భూములనే కోరుకుంటుంది తప్ప, రేపు ప్రభుత్వం మారితే రద్దయ్యే ప్రాజెక్టుల్లో రూ. వందల కోట్లు పెట్టడానికి సాహసించవు. రేవంత్ రెడ్డి వైపు నుంచి చూస్తే.. హైదరాబాద్ ప్రతిష్టను ఏఐ , గ్రీన్ ఎనర్జీ, స్కిల్ యూనివర్సిటీ, ఫ్యూచర్ సిటీ వంటి గ్లోబల్ ట్రెండ్స్‌కు అనుగుణంగా రీబ్రాండ్ చేయాలనేది ఆయన వ్యూహం. ప్రదూషక ఫార్మా రంగాన్ని హైదరాబాద్ సమీపంలో కాకుండా ఔటర్ రింగ్ రోడ్డుకు అవతల క్లస్టర్లుగా విస్తరించి, ఈ విలువైన భూమిలో క్లీన్-టెక్, డిఫెన్స్, ఐటీ ఆధారిత ఫ్యూచర్ సిటీని నిర్మించడం ద్వారా నగర ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించవచ్చని కాంగ్రెస్ భావిస్తోంది. అభివృద్ధిని చూసి తట్టుకోలేక కేటీఆర్ ప్రతికూల ప్రచారం చేస్తున్నారు అని సీఎం వర్గాలు తిప్పికొడుతున్నాయిఈ పొలిటికల్ వార్‌లో ప్రధాన నష్టం జరిగేది తెలంగాణ పారిశ్రామిక వాతావరణానికే అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఏపీలో అమరావతి ప్రాజెక్టు విషయంలోనూ ఇలాగే ప్రభుత్వం మారినప్పుడు విధానాలు మారిపోవడం వల్ల అక్కడి ప్రాజెక్టులు నిలిచిపోయి తీవ్ర ఆర్థిక నష్టం జరిగింది. ఇప్పుడు తెలంగాణలో కూడా మా ప్రభుత్వం వస్తే ఈ ఒప్పందాలను రద్దు చేస్తాం అని ప్రతిపక్షం బహిరంగంగా ప్రకటిస్తే, అది నూతన పెట్టుబడిదారుల్లో అనిశ్చితిని, అభద్రతాభావాన్ని పెంచుతుంది. రేవంత్ రెడ్డి కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, ఫార్మా సిటీ భూములను ఫ్యూచర్ సిటీకి మళ్లించడంలో ఉన్న న్యాయపరమైన అడ్డంకులను చట్టబద్ధంగా తొలగించుకోవాల్సిన అవసరం ఉంది. మరోవైపు, రాజకీయ విభేదాలు ఏవైనా ఉన్నప్పటికీ, రాష్ట్ర భవిష్యత్తు మరియు యువత ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన 'హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్'ను దెబ్బతీసేలా నేరుగా పెట్టుబడిదారులను బెదిరించే స్థాయి వ్యాఖ్యలు చేయడం కేటీఆర్ చేసిన వ్యూహాత్మక పొరపాటనే విమర్శలు కూడా వస్తున్నాయి. ఈ రాజకీయ యుద్ధం తెలంగాణ శ్రేయస్సుకు, పెట్టుబడుల ప్రవాహానికి ఆటంకం కాకూడదని సమాజం ఆశిస్తోంది.

## బెల్లటోర్ రాష్ట్ర తైక్వాండో క్రీడల్లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 14.**
**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం.** ఈనెల 12, 13 తేదీల్లో హైదరాబాద్ కాటేదాన్ +ఎవీజ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన 2వ బెల్లటోర్ స్టేట్ తైక్వాండో చాంపియన్‌షిప్--2026లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు.
గోల్డ్ మెడల్స్‌ను దైన్విక, రిశ్విత్, సిల్వర్ మెడల్స్‌ను విశ్వతేజ, హర్షిత్ కుమార్, బ్రాంజ్ మెడల్స్‌ను తన్విష్, అభిరామ్, రిత్విక్, వితిక సాధించారు.మెడల్స్ సాధించిన క్రీడాకారులకు వలిగొండ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి మెడల్స్ అందజేసి, క్రీడాకారులు, కోచ్‌లను అభినందించారు.తైక్వాండో ద్వారా క్రమశిక్షణ, ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందడంతో పాటు స్పోర్ట్స్ కోటాలో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని ఎస్ఐ తెలిపారు.నవంబర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు గోల్డ్ మెడల్స్ సాధించిన క్రీడాకారులు పాల్గొంటారని మాస్టర్ గుర్రం రాధా తెలిపారు; ఈ సందర్భంగా కోచ్ ఎస్.భారత్ కుమార్, జిల్లా తైక్వాండో అసోసియేషన్ వ్యవస్థాపకులు, సెక్రటరీ గ్రాండ్ మాస్టర్ గుర్రం కృష్ణ, తల్లిదండ్రులు క్రీడాకారులను అభినందించారు.ది

## వినాయక చవితి సందర్భంగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబరు 14.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లింగరాజు పల్లి గ్రామంలో.
వినాయక చవితి శుభదినాన్ని పురస్కరించుకుని గ్రామ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, గ్రామాభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు.
గ్రామ సర్పంచ్ బొడిగే లింగస్వామి ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు పాల్గొని గ్రామ దేవతలకు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.
గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని దేవతలను ప్రార్థించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ బొడిగే లింగస్వామి మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## యువతకు అండగా ఉంటా: మామిడి సత్తిరెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 14.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం.మొగిలిపాక గ్రామంలో స్నేహ యూత్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి సత్తిరెడ్డిని ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా మామిడి సత్తిరెడ్డి మాట్లాడుతూ యువతకు ఎల్లప్పుడూ తన సహకారం, అండదండలు ఉంటాయని తెలిపారు.గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆయన సూచించారు.స్నేహ యూత్ సభ్యులు తమ కార్యక్రమాలకు సత్తిరెడ్డి అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.ది

## గణేష్ ఉత్సవాలకు ఆర్థిక సహాయం అందిస్తా

- **మాజీ ఎంపీటీసీ శ్రీలత రమేష్.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబరు 14.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం.
మొగిలిపాక గ్రామంలో నిర్వహించనున్న వినాయక నవరాత్రి ఉత్సవాలకు తనవంతు ఆర్థిక సహాయం అందిస్తానని మాజీ ఎంపీటీసీ శ్రీమతి శ్రీలత రమేష్ హామీ ఇచ్చారు.
గణేష్ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులకు అండగా నిలుస్తానని ఆమె తెలిపారు.హామీ ఇచ్చిన సందర్భంగా స్నేహ యూత్ సభ్యులు శ్రీలత రమేష్ నివాసానికి వెళ్లి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘనంగా సత్కరించారు.గ్రామ పెద్దల సహకారం, యువత కృషితో మొగిలిపాకలో గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నామని యువత పేర్కొంది.గ్రామ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని శ్రీలత రమేష్ భరోసా ఇచ్చారు.

# రైతాంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

- **మార్క్ ఫెడ్ ద్వారా పెసలను కొనుగోలు చేయాలి...**
- **సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు.**
- **చింతకాని తాసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన.**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని సెప్టెంబర్ 15
రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని శ్రీనివాసరావు విమర్శించారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం చింతకాని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పోతినేని రైతులు సాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చేతికొచ్చే దశలో పంటలు ఎండిపోతున్నాయని పోతినేని అన్నారు. తక్షణమే సాగర్ నీరు విడుదల చేయాలని కనీసం ఆరుతడి పంటలకు నీటిని వారాబంధి ప్రకారమైన విడుదల చేయాలని కోరారు.పంటల సాగుకు రైతులు అధిక పెట్టుబడులు పెడుతున్నా, పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధరలు రైతులకు పూర్తిస్థాయిలో అందడం లేదని విమర్శించారు. తక్షణమే మార్క్ ఫెడ్ ద్వారా పెసలు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రబీ సీజన్‌లో ప్రభుత్వం కొనుగోలు చేసిన మొక్కజొన్నకు సంబంధించిన బస్తాల డబ్బులను కూడా వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అవసరమైన మేరకు ఎరువులను అందుబాటులో ఉంచాలని యూరియా యాప్ ను రద్దు చేయాలని పోతినేని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మాదినేని రమేష్, సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, మండల కార్యదర్శి దేశ బోయిన ఉపేందర్, నాయకులు తోటకూరి వెంకటనర్సయ్య, వత్సవాయి జానకిరాములు, పులి యజ్ఞనారాయణ, కిరణ్ బాబు, గద్దం రమణారావు, నమ్మక కృష్ణమూర్తి, ఆలస్యం రవి, సౌత్ అప్పారావు,మరికంటి రవి, జాజాల నాగరాజు,కిరణ్ బాబు తదితరులు మండల నాయకులు పాల్గొన్నారు.

## చివరకు పశువులకు మేతగా మారిన మొక్కజొన్న పంట

- **వ్యవసాయం ఖర్చు 4 లక్షలు, భూమి కౌలు 2 లక్షలు**
- **కౌలు రైతు మధుగం మహేష్ యాదవ్**



**సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి:** చిన్నంబావి మండల కేంద్రంలోని లక్ష్మీపల్లి గ్రామనికి చెందిన కౌలు రైతు మధుగం మహేష్ యాదవ్ 9 ఎకరాల భూమి కౌలుకు తీసుకొని మొక్కజొన్న పంట సాగు చేసిన పంట రైతు కుటుంబానికి కన్నీళ్లనే మిగిల్చింది. కౌలు రైతు మధుగం మహేష్ యాదవ్ కుటుంబం, మొక్క జోన పంట చేతికందకపోవడంతో తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. 9 ఎకరాల భూమిని కౌలుకు ఖర్చు రూ.2 లక్షలు, మొక్కజొన్న సాగు కోసం మరో రూ.4 లక్షలు ఖర్చు చేసినట్లు రైతు కుటుంబం తెలిపింది. మొత్తం సుమారు రూ.6లక్షల పెట్టుబడి పెట్టిమొక్క జొన్న పంటపై ఆశలు పెట్టుకున్నారు. అయితే వర్షాలు లేకపోవడంతో పాటు జూరాల కాలువకు సాగునీరు అందక పోవడంతో మొక్కజొన్న పంట పూర్తిగా ఎండిపోయింది. పంటను కాపాడుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసినా నీరు అందకపోవడంతో చివరకు చేసేదేమీ లేక ఎండిపోయిన మొక్కజొన్న పంటను పశువులు, గొర్రెలకు మేతగా ఇవ్వాల్సిన దుస్థితి ఏర్పడింది. పంట చేతికందకపోగా, కౌలు డబ్బులు, వ్యవసాయ పెట్టుబడి కోసం చేసిన అప్పులు కుటుంబంపై భారంగా మారాయి. పంట ద్వారా ఆదాయం వస్తుందని భావించిన రైతు కుటుంబానికి ఇప్పుడు పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఒక వైపు కౌలు భారం మరో వైపు వ్యవసాయ ఖర్చుల కోసం చేసిన అప్పులు దీంతో మధుగం మహేష్ యాదవ్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. సాగు నీరు సకాలంలో అందక పోవడం వల్ల తమ లాంటి కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ప్రభుత్వం తమ పంట నష్టాన్ని పరిశీలించి పంట నష్టప పరిహారం ఇవ్వాలని మధుగం మహేష్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు.

# పరిశుభ్రత నే మన ఆరోగ్యం



**సి కె న్యూస్** ఇంటి పరిసరాలు పరిశుభ్రతగా ఉండాలి,
చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ
కొండి శ్రీనివాస్
మెదక్ జిల్లా చేగుంట మండలం, పొలంపల్లి గ్రామంలో ఈ మంగళవారం నాడు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
కొండి శ్రీనివాస్ మాట్లాడుతూ
ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత. పరిశుభ్రమైన వాతావరణం ఉంటేనే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుంది. ముఖ్యంగా వర్షాకాలంలో డెంగ్యూ, చికున్ గున్యా, మలేరియా వంటి వ్యాధులు రాకుండా ఉండాలంటే మన చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించాలి. పొలంపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. ప్రతి ఇంటి వద్ద చిన్న కిచెన్ గార్డెన్ పెంచడం వల్ల ఆరోగ్యకరమైన కూరగాయలు పొందడమే కాకుండా, పర్యావరణం కూడా బాగుంటుంది. ఈ రోజు ఇక్కడ మొక్కల సంరక్షణ చూస్తే చాలా సంతోషంగా ఉంది.
ప్రభుత్వం అందిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ తరపున మేము ఎల్లప్పుడూ గ్రామ అభివృద్ధికి, ప్రజల ఆరోగ్యానికి కృషి చేస్తాము. అని అన్నారు
ప్రతి నెల 15 రోజులకు ఒకసారి ఇంటి చుట్టూ పరిశుభ్రత దినంగా పాటించి గ్రామాన్ని మన ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుదాం అని పిలుపునిచ్చారు.

## దోమల నివారణకు అమ్మాయిపల్లిలో ప్రత్యేక చర్యలు



- **రాత్రివేళ పొగ ఫాగింగ్ నిర్వహన కు చర్యలు**
- **ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం**
- **గ్రామ సర్పంచ్ మాధగౌని కవిత ప్రభంజన్ గౌడ్**

**సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి** చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయిపల్లి గ్రామంలో దోమల బెడదను నివారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ఉద్దేశంతో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ మాధగౌని కవిత ప్రభంజన్ గౌడ్ ఆధ్వర్యంలో రాత్రి పూట గ్రామంలోని ప్రధాన వీధులు, నివాస ప్రాంతాల్లో దోమల నివారణ కోసం పొగ ఫాగింగ్ నిర్వహించారు.
వర్షాకాలంలో దోమల వ్యాప్తి పెరిగి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఫాగింగ్ చేపట్టినట్లు గ్రామ పంచాయతీ సిబ్బంది తెలిపారు. గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో దశల వారీగా ఫాగింగ్ నిర్వహిస్తూ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాధగౌని కవిత ప్రభంజన్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ ముందుంటుందని, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, ఇళ్ల వద్ద నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ చేపట్టిన ఈ చర్యపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, దోమల నివారణకు మరింత విస్తృతంగా ఫాగింగ్ నిర్వహించాలని కోరారు.

## 108 అంబులెన్స్ లో సుఖ ప్రసవం
## వైద్య సిబ్బంది సమయస్ఫూర్తి



**సి కె న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి :** చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్అ గ్రామానికి చెందిన అనురాధ(25) అనే గర్భిణీ మహిళకు సోమవారం తెల్లవారుజామున పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. ఈ సమాచారం అందిన వెంటనే 108 సిబ్బంది పెద్దమారూర్ గ్రామానికి చేరుకొని గర్భవతి అనురాధను ఆసుపత్రికి తీసుకెళ్లే క్రమంలో మార్గమధ్యలో పురిటి నొప్పులు రావడం జరిగింది. పురిటి నొప్పులు అధికమవడంతో 108 అంబులెన్స్ మెడికల్ టెక్నీషియన్ శ్రీధర్ అంబులెన్స్ మార్గమధ్యలో ఆపి నార్మల్ డెలివరీ చేశాడు. అనురాధకు రెండవ కాన్పులో పండంటి మగ బిడ్డ జన్మించాడు. తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉండడంతో వారిని వీపనగండ్ల సామాజిక ఆరోగ్య కేంద్ర ఆస్పత్రిలో అడ్మిట్ చేయడం జరిగింది. ఆపద సమయంలో ఆదుకున్న అంబులెన్స్ సిబ్బందిని మెడికల్ టెక్నీషియన్ శ్రీధర్, పైలెట్ రాఘవేంద్ర, ఆశా వర్కర్ సుజాత, అనురాధ, ను కుటుంబ సభ్యులు ఎంతో అభినందించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్, మరియు వనపర్తి జిల్లా మేనేజర్ దుర్గా ప్రసాదు, అంబులెన్స్ సిబ్బందిని అభినందించడం జరిగింది.?

## చింతకాని మేజర్ కాల్వకు నీటి విడుదల

- **రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చర్యలు: కన్నెబోయిన గోపి యాదవ్**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని, సెప్టెంబర్ 15:** నాగార్జునసాగర్‌లో నీటి నిల్వలు తక్కువగా ఉన్నప్పటికీ చింతకాని మండలంలోని చింతకాని మేజర్ కాల్వ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలను నీటితో నింపే ప్రయత్నంలో భాగంగా పాలేరు చెరువు నుంచి చింతకాని మేజర్ కాల్వకు మంగళవారం నీటిని విడుదల చేశారు.
ఈ సందర్భంగా చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యాదవ్ మాట్లాడుతూ.. ప్రతికూల పరిస్థితుల్లోనూ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చింతకాని మేజర్ కాల్వకు నీటిని విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాల్వ పరిధిలోని చెరువులు, కుంటలకు నీరు అందడం వల్ల రైతులకు, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.
రైతుల సమస్యలను పరిగణనలోకి తీసుకుని నీటి విడుదలకు చర్యలు తీసుకున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఈ సందర్భంగా కన్నెబోయిన గోపి యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

# నకిలీ కరెన్సీ కోసం రూ.5 లక్షలు చెల్లించి మోసపోయిన ముఠా



సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్,

డబ్బులు తిరిగి రాబట్టేందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారిని కిడ్నాప్

కిడ్నాప్ కేసులో ముగ్గురు, నకిలీ కరెన్సీ కేసులో ముగ్గురు అరెస్ట్

రెండు కేసుల్లో మొత్తం ఆరుగురు అరెస్ట్ -- కారు, మొబైల్ ఫోన్లు, నగదు స్వాధీనం

ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి

నకిలీ కరెన్సీ ద్వారా సులభంగా డబ్బు సంపాదించాలనే అత్యాశతో నేరానికి పాల్పడి, అనంతరం తమ డబ్బును తిరిగి రాబట్టేందుకు ఓ వ్యక్తిని కిడ్నాప్ చేసినట్లు కథ సృష్టించిన ఘటనలో మొత్తం ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు.

వివరాల ప్రకారం.. పదార్కవాడ చెందిన ప్రతీక్ ద్వారా దీపక్ పవార్, అలోక్, సురేందర్ తదితరులకు నాగ్‌పూర్‌కు చెందిన నకిలీ కరెన్సీ గ్యాంగ్‌తో పరిచయం ఏర్పడింది. రూ.1 లక్షకు రూ.4 లక్షల నకిలీ కరెన్సీ ఇస్తామని, వాటిని చలామణి చేస్తే భారీగా లాభాలు పొందవచ్చని గ్యాంగ్ నమ్మించింది. దీంతో రూ.5 లక్షలు చెల్లించి రూ.20 లక్షల నకిలీ కరెన్సీ పొందాలని వారు నిర్ణయించుకున్నారు.ఈ క్రమంలో సురేందర్ మరియు ఇద్దరు మహారాష్ట్రకు చెందిన షేక్ షకీబ్ వద్ద ఐదు లక్షల రూపాయలను తీసుకొని నకిలీ కరెన్సీ గ్యాంగ్ సభ్యులకు డబ్బులు ఇచ్చి అందులో వచ్చిన లాభంలో వాటాను తీసుకునే విధంగా పథకాన్ని రచించారు, కానీ జరిగిన కథనం సెప్టెంబర్ 10న మావల బైపాస్ వద్ద నకిలీ కరెన్సీ గ్యాంగ్ సభ్యులకు రూ.5 లక్షలు అందజేశారు. డబ్బులు తీసుకున్న అనంతరం గ్యాంగ్ సభ్యులు నకిలీ కరెన్సీ ఉన్నట్లు చూపిస్తూ బాక్స్‌ను తెచ్చారు. అదే సమయంలో ముందస్తు పథకం ప్రకారం నకిలీ కరెన్సీ గ్యాంగ్ సభ్యులు మరో వ్యక్తులు అక్కడికి చేరుకుని పోలీసులమని బెదిరిస్తూ, అసలు రూ.5 లక్షలు తిరిగి ఇవ్వకుండా రెండు కార్లలో నాగ్‌పూర్ వైపు పరారయ్యారు. (నకిలీ కరెన్సీ గ్యాంగ్ సభ్యులు మరియు పోలీసులమని చెప్తున్న గ్యాంగ్ )

రూ.5 లక్షలు కోల్పోయిన షేక్ షకీబ్ మరో ఇద్దరు మహ్మద్ సితార్, ప్రథమ్ లతో కలిసి తమ డబ్బును తిరిగి రాబట్టేందుకు సురేందర్, అలోక్, దీపక్‌లను తమ అదుపులో ఉంచారు. అనంతరం సురేందర్‌తో అతని భార్యకు ఫోన్ చేయించి, తనను కిడ్నాప్ చేశారని, రూ.5 లక్షలు చెల్లిస్తేనే విడుదల చేస్తామని చెప్పించారు. దీంతో సురేందర్ భార్య మావల పోలీసులను ఆశ్రయించడంతో జతీ.చీశీ.624/2026 ఖ/రా 140(3) దీచీూ కింద కిడ్నాప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మరోవైపు నకిలీ కరెన్సీ వ్యవహారంపై జతీ.చీశీ.631/2026 ఖ/రా 318(4), 308(5) తీ/ష 3(5) దీచీూ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సెప్టెంబర్ 13న దస్నాపూర్ పెట్రోల్ బంక్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు నిందితులు ప్రయాణిస్తున్న కారును గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో రెండు కేసులకు సంబంధించిన పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చాయి.

కిడ్నాప్ కేసులో అరెస్టైన ముగ్గురు నిందితులు:

1. షేక్ షకీబ్ ఏ ఎం.డి. షకీబ్ (24) o/శీ హదీస్, నివాసం: అబాబకర్‌పూర్, చైన్‌పూర్, వైశాలి జిల్లా, బీహార్; ప్రస్తుతం గద్చుందూర్, చంద్రపూర్ జిల్లా, మహారాష్ట్ర.
2. మహ్మద్ సితార్ (20) o/శీ హమీద్, నివాసం: ఫతేపూర్ చక్ సులేమాన్, అబాబకర్‌పూర్, వైశాలి జిల్లా, బీహార్; ప్రస్తుతం గద్చుందూర్, చంద్రపూర్ జిల్లా, మహారాష్ట్ర.
3. ప్రథమ్ రవీంద్ర గురుకుందల్వార్ (20) o/శీ రవీంద్ర, నివాసం: గద్చుందూర్, చంద్రపూర్ జిల్లా, మహారాష్ట్ర.

నకిలీ కరెన్సీ కేసులో అరెస్టైన ముగ్గురు నిందితులు:

1. దీపక్ శ్రీరామ్ పవార్ (33) o/శీ శ్రీరామ్, రాధేనగరి, పంధర్‌కవాడ, యవత్మాల్ జిల్లా, మహారాష్ట్ర.
2. సర్కార్ అలోక్ (46) o/శీ అమలేందు, నివాసం: దహేగావ్ గ్రామం, బేలా మండలం, ఆదిలాబాద్ జిల్లా.
3. ఎల్చల్వార్ సురేందర్ (38) o/శీ గంభీర్, నివాసం: కేఆర్‌కే కాలనీ, ఆదిలాబాద్.

పరారీలో ఉన్న నిందితులు

1. ప్రతీక్ --- పంధర్‌కవాడ, మహారాష్ట్ర.
2. నాగ్‌పూర్‌కు చెందిన నకిలీ కరెన్సీ నలుగు గ్యాంగ్ సభ్యులు --- ఇతర వివరాలు దర్యాప్తులో ఉన్నాయి.

కిడ్నాప్ కేసులో షేక్ షకీబ్ వద్ద నుంచి ఎంఎఱఖుఱ ఱ20 కారు, ఖూస్త్రశీఅవ 17 ప్రాశీ మొబైల్ ఫోన్, రూ.20,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ కరెన్సీ కేసులో దీపక్ వద్ద నుంచి రూ.10,000 నగదు, ఎఱజశీ మొబైల్ ఫోన్, అలోక్ వద్ద నుంచి రాజూజూశీ మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

ఈ రెండు కేసుల్లో పరారీలో ఉన్న ప్రతీక్‌తో పాటు నాగ్‌పూర్‌కు చెందిన నకిలీ కరెన్సీ గ్యాంగ్ సభ్యుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు.

అత్యాశకు గురై నకిలీ కరెన్సీ వ్యవహారాల్లో చిక్కుకోవడం, అక్రమంగా డబ్బు సంపాదించాలనే ప్రయత్నం చివరకు నేరాలకు దారితీస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో మావల సీఐ బీడీ ప్రేమ్ కుమార్, ఎస్ఐ రాజశేఖర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలి

- రైతుల సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్ సర్కార్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు గొంగల రంజిత్ కుమార్...



గద్వాల సెప్టెంబర్ 15: జోగులాంబ గద్వాల జిల్లా రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రక్షణ సేన గద్వాల ఇన్‌చార్జి గొంగల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో రైతులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. కృష్ణవేణి సౌకర్యం నుంచి విద్యుత్ శాఖ కార్యాలయం వరకు బైక్‌లపై ర్యాలీగా వెళ్లి జిల్లా విద్యుత్ శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గొంగల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. రైతులు పంటలు సాగు చేసుకునేందుకు నిరంతరాయంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. విద్యుత్ కోతల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వ్యవసాయానికి సరైన విద్యుత్ అందకపోతే పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రైతులు, పేదలు, సామాన్య ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రజలను నిరాశపరిచిందని రంజిత్ కుమార్ విమర్శించారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజల నుంచి ఓట్లు తీసుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు.రైతులు విద్యుత్ కోసం రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని కోరారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రాబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారని గొంగల రంజిత్ కుమార్ అన్నారు. రైతుల హక్కులు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ నాలా భూమిని కబ్జా చేసి నకిలీ లే అవుట్ -- ఇద్దరు అరెస్ట్

- 24 ప్లాట్లుగా మార్చి విక్రయించేందుకు కుట్ర
- నకిలీ లే అవుట్ ఏర్పాటు చేసి బౌండరీలు, రాళ్లు ఏర్పాటు
- నిందితుల వద్ద నుంచి సంబంధిత భూమి, రిజిస్ట్రేషన్ పత్రాల నకలు కాపీలు స్వాధీనం
- నకిలీ పత్రాలు సృష్టించి భూకబ్జా
- ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా



సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్ :ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారిగూడ సమీపంలో ప్రభుత్వానికి చెందిన నాలా భూమిని కబ్జా చేసి “నకిలీ లే అవుట్” ఏర్పాటు చేసి ప్లాట్లుగా మార్చి విక్రయించేందుకు ప్రయత్నించిన ఇద్దరిని అరెస్టు చేయడం జరిగిందని ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా తెలిపారు.

సోమవారం మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందన్నారు.

విచారణలో నిందితులు ప్రభుత్వ భూమిని ఆక్రమించి, అక్కడ బౌండరీలు మరియు రాళ్లు ఏర్పాటు చేసి ప్లాట్లుగా మార్చినట్లు వెల్లడైంది. ఈ విషయం మున్సిపల్ అధికారుల దృష్టికి వెళ్లడంతో నకిలీ లే అవుట్‌లో ఏర్పాటు చేసిన బౌండరీలు, రాళ్లను తొలగించారు. నిందితుల వద్ద నుంచి సంబంధిత రిజిస్ట్రేషన్, లింక్ డాక్యుమెంట్ల నకలు కాపీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా తెలిపారు.

**నిందితులు:**

1. మొలుగురి విజయ్ కుమార్ (48) ూ/శీ రాజపోశమ్, ఖానాపూర్, ఆదిలాబాద్.
2. రాఠ్రని పరేష్ (48) ూ/శీ దిలీప్, +ూ ఎస్టేట్, చీఎ రోడ్, ఆదిలాబాద్; ప్రస్తుత నివాసం మావల.

భూములు కొనుగోలు విషయంలో ప్రజలు అప్రమత్తతో వ్యవహరించాలని సరైన పత్రాలను సరిచూసుకున్న తర్వాతనే కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పూజల పేరుతో భయపెట్టి డబ్బులు వసూలు -- నకిలీ బాబా అరెస్టు

సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్

బ్లాక్ మ్యాజిక్ పేరుతో కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందంటూ భయపెట్టిన నిందితులు

పూజా సామగ్రి పేరుతో బాధితుడి నుంచి డబ్బులు వసూలు

భార్యాభర్తలను అరెస్ట్ చేసిన పోలీసులు

ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి

ఆదిలాబాద్ మావాల పోలీస్ స్టేషన్ పరిధిలో పూజలు చేస్తే కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయని నమ్మించి, బ్లాక్ మ్యాజిక్ తొలగించకపోతే కుటుంబ సభ్యుల్లో ఒకరు చనిపోతారని భయపెట్టి డబ్బులు వసూలు చేసిన భార్యాభర్తలను అరెస్టు చేయడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలియజేశారు.

వివరాలలో నిందితుడు సలీం సయ్యద్ పూజల ద్వారా కుటుంబ సమస్యలు పరిష్కరిస్తానని బాధితుడిని నమ్మించి ఇంటి వద్ద పూజలు నిర్వహించాడు. అనంతరం బంగారం, వెండి కొనుగోలు చేయించి, మరిన్ని పూజా సామగ్రి అవసరమని చెప్పి యవత్మాల్‌కు తీసుకెళ్లాడు. అక్కడ భస్మం తదితర పూజా సామగ్రి పేరుతో రూ.81,600 చెల్లింపజేశాడు. అనంతరం మరో రూ.1.32 లక్షలు అవసరమని, పూజలు చేయకపోతే కుటుంబ సభ్యుడి ప్రాణానికి ప్రమాదం జరుగుతుందని భయపెట్టాడు.

నిందితుల మాటలపై అనుమానం వచ్చిన బాధితుడు పోలీసులను ఆశ్రయించగా, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు.

మూఢనమ్మకాలను ఆసరాగా చేసుకుని ప్రజలను భయపెట్టి డబ్బులు వసూలు చేసే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి సూచించారు.

నిందితుల వివరాలు:

1) సలీం సయ్యద్ ఏ సలీం బషీర్ సయ్యద్, ( 40) o/శీ బషీర్, పెద్బాగ్ గ్రామం, వద్వా తాలూకా, సంగ్లీ జిల్లా, మహారాష్ట్ర.

2) సయ్యద్ షమా, ( 46) ష/శీ సలీం, పెద్బాగ్ గ్రామం, వద్వా తాలూకా, సంగ్లీ జిల్లా, మహారాష్ట్ర.

ప్రజలు మూఢనమ్మకాలను విశ్వసించవద్దని ఆదిలాబాద్ డిఎస్పి సూచించారు. ఈ కార్యక్రమంలో మావలా సీఐ బి డి ప్రేమ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# RGPRS శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: డిసిసి అధ్యక్షుడు నరేశ్ జాదవ్ పిలుపు



సికె.న్యూస్. ప్రతినిధి అదిలాబాద్:ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 17-09-2026న ఇచ్చోడ మండల కేంద్రంలోని కుంట గంగారెడ్డి గార్డెన్‌లో నిర్వహించనున్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సర్పంచుల లిఏఐసీసీ =ఃూ=ూ శిక్షణ కార్యక్రమం (దిశా నిర్దేశం)లిపై డిసిసి అధ్యక్షుడు నరేశ్ జాదవ్ వివరించారు.

ఈ కార్యక్రమానికి ఏఐసీసీ సెక్రటరీ శ్రీ సచిన్ సావంత్ గారు, టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు.

బోథ్ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై =ఃూ=ూ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు అవసరమైన దిశా నిర్దేశం అందించడంలో ఈ శిక్షణ కార్యక్రమం కీలకమని పేర్కొన్నారు.

ఘనంగా అఖిల భారత మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రెస్ మీట్ అనంతరం ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అఖిల భారత మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు నిర్వహించి, మహిళా కాంగ్రెస్ నాయకులకు శాలువాలు కప్పి సన్మానించి, స్వీట్లు తినిపిస్తూ మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

మహిళల రాజకీయ, సామాజిక సాధికారత కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని నాయకులు తెలిపారు. మహిళా కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసి, మహిళలను పార్టీ కార్యక్రమాల్లో చురుకైన భాగస్వాములుగా చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ గారు , టౌన్ ప్రెసిడెంట్ కిజార్ పాషాగారు , మహిళా కాంగ్రెస్ నాయకురాలు అన్నపూర్ణగారు , మంచికంటి ఆశమ్మగారు , ఓబీసీ అధ్యక్షులు అంబంటి అశోక్గారు , డిసిసి ఆఫీస్ ఇన్చార్జ్ బెజ్జంకి అనిల్గారూ , డిసిసి ప్రధాన కార్యదర్శి గౌలి సంజయ్ గారు , మాజీ టౌన్ ప్రెసిడెంట్ నాగేష్ గారు, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మందాకిని గారు,షబానా గారు , ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ పరమేశ్వర్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మేకల జితేందర్ గారు, వాడు ప్రెసిడెంట్లు రాదే శ్యామ్ గారు పూసం ప్రభాకర్ గారు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలన్‌పూర్‌లో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం:
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సికె.న్యూస్. ప్రతినిధి. ఆదిలాబాద్

నార్నూర్ మండలంలోని బాలన్‌పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మితో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి భవనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటిని స్థానిక స్థాయిలోనే పరిష్కరించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. నూతన పంచాయతీ భవనాన్ని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమర్థవంతంగా వినియోగించుకోవాలని అన్నారు.

ఎమ్మెల్యే కోవా లక్ష్మి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నూతన గ్రామ పంచాయతీ భవనం అందుబాటులోకి రావడంతో ప్రజలకు పాలన మరింత చేరువ కానుందని పేర్కొన్నారు. స్థానిక సమస్యలను పంచాయతీ స్థాయిలోనే పరిష్కరించుకోవడానికి ఈ భవనం ఉపయోగపడుతుందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేస్తూ ముందుకు సాగాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజలింగు, ఎంపీడీవో పుల్లారావు, సర్పంచ్ ఆత్రం సంగీత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన సేవాలాల్ సేన నాయకులు



**సీకే న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి ఇస్లావత్ నరసింహ సెప్టెంబర్ 16 2026:** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును సేవాలాల్ సేన ఖమ్మం జిల్లా నాయకులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భుక్యా నరసింహ నాయక్, ప్రధాన కార్యదర్శి భుక్యా వినోద్ కుమార్ రాథోడ్, ఉపాధ్యక్షులు లకావత్ దేవేందర్ నాయక్ హరీష్ రావును శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు, బంజారా సమాజ సమస్యలు, గిరిజనుల హక్కులు, యువత, విద్యార్థుల సమస్యలపై చర్చించారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో బంజారా సమాజ ఐక్యత, అభివృద్ధి కోసం చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. నూతన కమిటీకి హరీష్ రావు అభినందనలు తెలిపి, సేవాలాల్ సేన కార్యక్రమాలకు తన మద్దతు ఉంటుందని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

భవిష్యత్‌లో బంజారా సమాజ హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం మరింత విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని సేవాలాల్ సేన జిల్లా నాయకులు పేర్కొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి
- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, సర్పంచ్ జువ్వి నరసింహ



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి(శ్రీనివాస్) సెప్టెంబర్ 15 :**చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన కొంతం హరిత భర్త శ్రీకాంత్ రెడ్డి కి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ ఆధ్వర్యంలో ధర్మోజీ గూడెం గ్రామ సర్పంచ్ జువ్వి నరసింహ సమక్షంలో లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మోజి గూడెం గ్రామ వార్డు సభ్యులు ఊదరి శ్రీనివాస్, రాచకొండ భార్గవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ నాయక్, గౌస్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుర్వి నరసింహ గౌడ్, నీలు నాయక్, ఢిల్లీ శేఖర్ రెడ్డి, వీరమల్ల సత్తయ్య గౌడ్, మాదాని గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన తోటకూరి గోమతికి ఘనంగా సన్మానం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని: మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామానికి చెందిన తోటకూరి గోమతి తొలి ప్రయత్నంలోనే నీట్ యూజీ పరీక్షలో అఖిల భారత స్థాయిలో,రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉచిత ఎంబీబీఎస్ సీటు సాధించింది గ్రామం నుంచి ఎంబీబీఎస్ చదువుతున్న తొలి విద్యార్థిగా గోమతి నిలవడం గ్రామానికి గర్వకారణమని గ్రామస్తులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా గ్రామ యువకులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు(శివ) ఆధ్వర్యంలో గోమతిని, ఆమె తల్లిదండ్రులు తోటకూరి సత్యం--అరుంధతి దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై నరేష్ గోమతి విజయాన్ని అభినందించారు. అలాగే ఇటీవల మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ప్రస్తుతం మధిరలో జూనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న సామినేని వంశీకృష్ణ ను గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ.. గోమతి, వంశీ సాధించిన విజయాలు గ్రామంలోని విద్యార్థులు, యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు యువత మద్యం, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్య, ఉద్యోగ రంగాల్లో ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కొత్తపల్లి మల్లేశ్వరరావు,పోతగాని పుల్లారావు,వట్టికూటి వీరబాబు, తాళ్లూరి శివ, మోహనా చారి, సామినేని ఫణికృష్ణ తో పాటు గ్రామ పెద్దలు అమరనేని గోపయ్య, తమ్మినేని బుచ్చయ్య, మడిపల్లి కిరణ్ బాబు, కట్ట రాములు, తోటకూరి వెంకటేశ్వర్లు, ఏటుకూరి మోహన్ రావు, వేషాల సూర్యనారాయణ, సామినేని శ్రీనివాస్, వేషాల వెంకటేశ్వర్లు, బండి శ్రీనివాస్, షేక్ పుల్లయ్య, పాతూరి శ్రీను, షేక్ ఏసోబు, సామినేని నాగేశ్వరరావు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గోమతి, వంశీలకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇసుక సొసైటీల పేరుతో కోట్లపై కాటు.

- "ఇసుక రీచ్" ఇప్పిస్తానని మాయ."
- "డబ్బులు అడిగితే.! దెబ్బలేనట.!"
- "అక్రమార్కులకు అవకాశం గా జిల్లా పెద్ద సారు విధులు."
- "రోడ్డుపై ప్రధాన ప్రతిపక్ష పార్టీ కార్యకర్త వీరంగం."
- "అతగాడిపై ఎస్సీ, ఎస్టి, అట్రాసిటీ" కేసు."
- "న్యాయం కోసం పడిగాపులు కాస్తున్న బాధితులు."
- "అంగట్లో షెడ్యూల్ చట్టాలు -
- బేరసారాలతో అధికారులు."
- "చోద్యం చూస్తున్న ఆయా సంఘ నాయకులు.!"
- "ఇచ్చిన మాటని మళ్లిస్తున్న నోటు.
- చేతులు మారుతున్న ఇసక సొసైటీలు.!"
- "అన్న పేరుతో - తమ్ముడు సొసైటీల అమ్మకం.!"

**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"**ములుగు జిల్లా మన్యం ప్రాంతంలో ఇసుక రీచ్‌ల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ఇసుక సొసైటీల పేరుతో కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయి. ఇసుక రీచ్ ఇప్పిస్తామని వెంకటాపురం మండలం వీరభద్రారం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు మాయమాటలు చెప్పి డబ్బులు వసూలు చేశారంటూ బాధితులు ఆరోపిస్తున్నారు. ఇచ్చిన మాటను తప్పడంతో పాటు, మీ డబ్బులు తిరిగి ఇస్తాను అని కాలం వెళ్లపుచ్చుకుంటూ వచ్చాడు. నెలలు తరబడి డబ్బులు తిరిగి వస్తాయని ఆశతో ఎదురుచూసి విసుగు చెందిన బాధితుడు. సదరు వ్యక్తి ఇంటికి వెళ్లి డబ్బులు అడగగా.! ఇద్దరు తగ్గ పోరు వ్యాఖ్యలతో.. చిన్నగా ఇద్దరి మధ్య ఘర్షణ మొదలైంది. ఈ ఘర్షణలో భాగంగా వీరభద్రారం గ్రామానికి చెందిన సదరు వ్యక్తి. బాధితుడు పై చేయి చేసుకోవడంతో.. విషయం మరింత వివాస్పదంగా మారింది....ఈ వ్యవహారానికి సంబంధించి ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన ఓ కార్యకర్త కొట్టాడు అని బాధితుడు పోలీస్ స్టేషన్ ని ఆశ్రయించాడు ఫిర్యాదు చేసిన ఘటనపై పోలీసులు దర్యాప్తు చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, కేసులోని ఆరోపణలపై పోలీసుల అధికారిక వివరణ వెలువడాల్సి ఉంది... ఇసుక రీచులలో కోట్లల్లో అక్రమాలు జరుగుతున్నాయని పలు రకాల కథనాలు వస్తున్నప్పటికీ, జిల్లా స్థాయి అధికారి విధి నిర్వహణలో భాగంగా అందుబాటులో లేకపోవడం లేదా సంబంధిత వ్యవహారాలపై పర్యవేక్షణ లోపించడం, అక్రమాలకు పాల్పడుతున్న వారికి అవకాశంగా మారుతున్నాయి. అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి...

మన్యం ప్రాంతాల్లో అమలులో ఉన్న షెడ్యూల్ ప్రాంత చట్టాలపై కూడా చర్చ జరుగుతోంది. చట్టాల ఉద్దేశ్యాలకు విరుద్ధంగా వ్యవహారాలు సాగుతున్నాయి. వాటి అమలులో అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్లే" సమస్యకు పునాది పడుతుందంటూ సందేహాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. షెడ్యూల్ ప్రాంతాల్లో ఇసుక రీచ్‌ల కేటాయింపు, సొసైటీల నిర్వహణపై సమగ్ర విచారణ చేపట్టాలని గిరిజనలు డిమాండ్ చేస్తున్నారు.. బాధితుడు తమకు జరిగిన అన్యాయంపై న్యాయం కోసం ఎదురుచూస్తున్నప్పటికీ, సంబంధిత సంఘాల నాయకులు ఆశించిన స్థాయిలో స్పందించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. బాధితులకు అండగా నిలవాల్సిన సంఘ నాయకులు ఈ వ్యవహారంపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలని పలువురు

కోరుతున్నారు...ఇసుక సొసైటీల విషయంలో కుటుంబ సభ్యుల పేర్లను ఉపయోగించి పార్టీ పేరుతో అధికారులను భయభ్రాంతికి గురి చేస్తూ సొసైటీలు ఏర్పాటు చేయడం లేదా వాటిని ఇతరులకు బదిలీ చేయడం జరుగుతోందన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారిక రికార్డులు, సంబంధిత శాఖల వివరణ వెలుగులోకి రావాల్సి ఉంది...ఇసుక రీచ్‌ల వ్యవహారంలో రాజకీయ నాయకుల పాత్రపై కూడా స్థానికంగా చర్చ జరుగుతోంది. ప్రజలకు ఉపయోగపడాల్సిన ఇసుక రీచ్‌లు కొందరి వ్యక్తిగత ప్రయోజనాలకు వేదికగా మారకూడదని గిరిజనులు అంటున్నారు. సొసైటీల ఏర్పాటు నుంచి రీచ్‌ల నిర్వహణ వరకు మొత్తం ప్రక్రియను




పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు...

ఇసుక సొసైటీల పేరుతో అమాయకులు కోట్ల రూపాయలు నష్టపోతు. ఆర్థిక సమస్య కాస్త లాండ్ ఆర్డర్ స్థాయికి చేరుతున్న, వ్యవహారంపై ఉన్నత అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలంటూ గిరిజన సంఘ నాయకులు సూచించారు

రీచ్‌ల కేటాయింపులో నిబంధనలు పాటిస్తున్నారా.?

ఈ వ్యవహారంపై అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూస్తామంటూ సంఘ నాయకులు తెలిపారు.

# గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి





**---జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**సికె న్యూస్ మెదక్ జిల్లా ప్రతినిధి**గర్భిణీ స్త్రీలపై డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వైద్య సిబ్బందిని ఆదేశించారు.మంగళవారం చేగుంటలోని పిహెచ్సి ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యం ఎలా అందుతుంది అని అడిగి తెలుసుకున్నారు. రూములు, మెడికల్ స్టోర్ ను, డాక్టర్ల సమయపాలన హాజరు పుస్తకాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ.. నెలలు నిండుతున్న గర్భిణీలపై వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, హైరిస్కు కేసులను ఎలా పరిష్కరిస్తున్నారని, హైరిస్కు కేసుల విషయంలో జిల్లా ఆస్పత్రి నుంచి ట్యాగ్ చేయాలన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందాలని, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, ఆసుపత్రి వాతావరణం పరిశుభ్రంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటి సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో చింతకాని మండలంలోని చెరువులకు జలకళ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** బోనకల్ బ్రాంచ్ కెనాల్ నుంచి సీతంపేట మేజర్ 20వ ఎస్కేప్ ద్వారా పాతర్లపాడు చెరువు, నాగులవంచ రెడ్డి చెరువు, మామిళ్ల చెరువు, సీతచెరువు, రామసముద్రం, చిన్నమండవ చెరువులకు నీటిని విడుదల చేసినా అధికారులు. అలాగే మండల పరిధిలో అవకాశం ఉన్న మేరకు ఎస్కేప్‌ల ద్వారా చెరువులు, కుంటలను నీటితో నింపే కార్యక్రమంలో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎలినినో ప్రభవం ఎక్కువగ ఉన్నపటికీ ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ రైతుల అవసరాలను గుర్తించి చెరువులకు నీరు అందించేలా చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు.చెరువులు, కుంటల్లో నీరు చేరడం ద్వారా రైతులకు సాగునీటి భరోసా కలగడంతో పాటు, భూగర్భ జలాల పెరుగుదలకు కూడా అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, చింతకాని మండలంలోని చెరువులు, కుంటలకు నీటిని అందించేందుకు ప్రత్యేక చొరవ చూపిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే మేఘారెడ్డికి సూర్యచంద్రారెడ్డి కృతజ్ఞతలు

- జిల్లా రైతు సలహా కమిటీ వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు



**సీకే న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా:**వనపర్తి జిల్లా రైతు సలహా కమిటీ (ఐఖీూజ) వైస్ చైర్మన్‌గా నియమితులైన విట్ట సూర్యచంద్రారెడ్డి మంగళవారం హైదరాబాద్ మాదాపూర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించడంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవ, సహకారం అందించినందుకు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రైతుల సమస్యల పరిష్కారం, రైతుల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేస్తానని సూర్యచంద్రారెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో సాయి చరణ్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, సర్పంచ్ లింగం, వెంకటేష్, ఆర్యభవన్ శ్రీను, కొత్తకోట చీర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్



**గట్టు, సెప్టెంబర్ 15:**మండలంలోని అరిగిద్ద రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ఎపిసోడ్--107ను రైతులు, వ్యవసాయశాఖ అధికారులు వీక్షించారు. ఎల్‌నినో ప్రభావం, తేమ సంరక్షణ పద్ధతులు, ప్రకృతి వ్యవసాయంపై అధికారులు అవగాహన కల్పించారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ప్రభుత్వం అందించిన కిట్లను ఆలూరు క్లస్టర్‌లోని వాయుకుంటతండా, నల్లగట్టుతండా, బింగిదొడ్డితండా రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ క్యామ వెంకటేష్, ఏఓ హనుమంత్‌రెడ్డి, ఏఈఓలు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మళ్లీ పాత PACS పాలకవర్గానికే పట్టం

- తెలంగాణ హైకోర్టులో రాజా వ్యవస్థపై కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన జీవో. నెం. 432 ను రద్దు చేసిన హైకోర్టు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒంటరి పోరాటం చేసి గెలిచిన మేకగూడ రాజా చైర్మన్ మంజుల రెడ్డి
- పాత పాలకవర్గాన్నే యధావిధిగా కొనసాగించాలని ఉత్తర్వులు వెలువరించిన తెలంగాణ హైకోర్టు





**షాద్నగర్ నియోజకవర్గం నందిగామ సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 15 :**నందిగామ కొత్తూరు మండలం మేకగూడా గ్రామ ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘం సభ్యులుగా పాతవారిని తిరిగి కొనసాగించాలని హైకోర్టులో దాఖలైన రిట్ పిటిషన్ నెంబర్ 27257 ఆఫ్ 2026 లో ఉత్తర్వులు వెల్లడించినట్లు పిఏసిఎస్ చైర్మన్ మంజులా రెడ్డి వెల్లడించారు. ఇటీవలే షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలంలోని మేక గూడా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వ్యవస్థపై కాంగ్రెస్ నాయకులు తన ఇష్టానుసారంగా ప్రభుత్వ జీవోలు విడుదల చేయించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అధికారం కట్టబెట్టడం అందరికీ తెలిసిందేనని అన్నారు. అయితే ఇలా కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ నాయకులు అక్రమంగా విడుదల చేసిన ప్రభుత్వ జీవోను ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘం చైర్మన్ మంజుల రెడ్డి తన హయాంలో నిర్మించిన
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారిక బిల్డింగ్ మరియు గోదాం ప్రారంభానికి నోచుకోక ఆగిపోవడం, అదే సమయంలో తిరిగి కాంగ్రెస్ నాయకులు కొత్త కమిటీని ఎన్నుకోవడంతో ఈ విషయంపై, కాంగ్రెస్ ప్రభుత్వం మరియు కాంగ్రెస్ నాయకులు చేసిన తప్పిదం పై పిఏసిఎస్ చైర్మన్ మంజులా రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ జీవోకు వ్యతిరేకంగా హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ విషయంపై మంజుల రెడ్డి న్యాయవాది మరియు ప్రభుత్వం తరపు న్యాయవాదుల సుదీర్ఘ వాదనల అనంతరం ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 432ను రద్దు చేస్తూ ప్రభుత్వం తిరిగి కొత్త జీవో విడుదల చేసే వరకు పాత కమిటీ సభ్యులే కమిటీ లో ఉండాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విధంగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వ జీవో 432 రద్దు చేయడం పట్ల ఎప్పటికైనా న్యాయం గెలుస్తుందని, ఈ విజయం రైతుల విజయంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మంజుల రెడ్డి మరియు కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా తమ వైఖరిని మార్చుకోవాలని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మరియు ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘం వ్యవస్థ రైతుల ఓట్ల ద్వారా ఎన్నుకునే వ్యవస్థ అని కాంగ్రెస్ ప్రభుత్వం తమ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలకు నామినేట్ పదవులు కట్టబెట్టడం సరైన పద్ధతి కాదని కావాలంటే ఎలక్షన్ బరిలో దిగి రైతుల క్షేత్రంలో గెలుపు ఓటములు తేల్చుకోవాలని అని రైతుల ఓటు హక్కును నిలబెట్టవలసిందిగా మేక గూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మంజుల రెడ్డి సూచించారు.

## ప్రజా సమస్యలపై ఫోకస్ మేడే కీలక భేటీ

- అభివృద్ధి ప్రజా సమస్యలపై కీలక చర్చలు
- మండల స్పెషల్ ఆఫీసర్ రఘునాథ్ రెడ్డి
- చిన్నంబావి మండల ఎంపీడీవో సుర్ణ ఆదర్శ గౌడ్




**సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి**చిన్నంబావి మండల సర్వసభ్య సమావేశం నేడు చిన్నంబావి మండల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం మండల స్పెషల్ ఆఫీసర్ రఘునాథ్ రెడ్డి మరియు ఎంపీడీవో సుర్ణ ఆదర్స్ గౌడ్, ఆధ్వర్యంలో ఈ సమావేశం జరగనుంది. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు సమావేశానికి హాజరై గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించనున్నారు. ప్రజా సమస్యలకు పరిష్కార మార్గాలు, గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. మండల పరిధిలోని సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా సమావేశానికి హాజరై తమ పరిధిలోని సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురావాలని అధికారులు కోరారు. మండల అభివృద్ధికి దిశానిర్దేశం చేసే ఈ సమావేశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## మట్టి విఙ్ఞేశ్వరుని దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

- బాసు హనుమంతు నాయుడు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండల కేంద్రంలో అంబభవాని దేవస్థానంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, స్వామి వారి ఆశీస్సులను పొందారు....
ఈ కార్యక్రమంలో ఎస్.రాము నాయుడు,నూర్ పాషా,రాజు నాయుడు,పిల్లి
నరసింహులు,వెంకటేష్,నరసింహులు,వినోద్,ముని,చంద్ర,వ ంరియు ఆలయ కమిటీ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## శ్రీ పాండురంగ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల గద్వాల (సెప్టెంబర్ 15):** పట్టణంలోని కృష్ణా రెడ్డి బంగ్లా సమీపంలోని పాండురంగ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి ప్రత్యేక అలంకరణను సోమవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా శ్రీ పాండురంగ స్వామి ఆలయంలో, స్వకుల సాలె సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్షీరసాగర మథన ఘట్టం ఎమ్మెల్యేను విశేషంగా ఆకట్టుకుంది. అలంకరణను ఆసక్తిగా తిలకించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, దృశ్య రూపకల్పనను చూసి ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. భక్తి, పురాణ ఇతివృత్తం, కళాత్మకత కలగలిసిన ఈ అలంకరణ అద్భుతంగా ఉందని కొనియాడారు.
అమృత భాండం కోసం దేవతలు – దానవులు క్షీరసాగరాన్ని మథించిన ఘట్టాన్ని కళ్లకు కట్టినట్టుగా రూపొందించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇటువంటి వినూత్న అలంకరణలు పండుగకు మరింత ప్రత్యేకతను తీసుకువస్తాయని, భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తాయని అన్నారు.
అనంతరం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి స్వకుల సాలె సమాజం మహిళలు, 9వ వార్డు కౌన్సిలర్ రామలింగేశ్వర కాంబ్లే, సమాజం అధ్యక్ష, కార్యదర్శులు, కులబాంధవులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే వినాయకుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఎమ్మెల్యే ప్రశంసలతో స్వకుల సాలె సమాజం సభ్యుల్లో ఆనందం వెల్లివిరిసింది. గద్వాల పట్టణంలో భక్తి శ్రద్ధలతో ఏర్పాటు చేసిన ఈ వినూత్న అలంకరణ స్థానిక ప్రజలనే కాకుండా జిల్లా ప్రాంత వాసులను సైతం ఆకట్టుకుంటోంది.
ఈ కార్యక్రమంలో తుమ్మల నరసింహులు, ఓం ప్రకాష్ కామ్లే, గంట రమేష్, వెంకటేష్, సాక్రె శ్రీనివాసులు, ధోత్రి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మహారాజ్ ను దర్శించుకున్న ఎమ్మెల్యే

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**
ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హౌసింగ్ బోర్డ్ కాలనీ 18వ వార్డ్ శ్రీ వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాన్ని గజానన మహోత్సవం సందర్భంగా ప్రతిష్టించిన గణపతి తొలి పూజ కార్యక్రమం లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందడం జరిగినది
ఎమ్మెల్యే కి, మాజీ కౌన్సిలర్, వివేకానంద యూత్ సభ్యులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు .
అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమంలో ప్రారంభించడం జరిగింది .
ఎమ్మెల్యే మాట్లాడుతూ ..
ప్రతి సంవత్సరం ఇలాగే అంగరంగ వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. పూర్వ వైభోగం తీసుకొచ్చే కృషి చేయాలి సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలి అందరూ కలిసికట్టుగా వేడుకలు జరుపుకోవాలని కోరారు.
వచ్చే ఏడాది ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్టించాలి. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని పూజించాలి పర్యావరణాన్ని కాపాడాలి అని తెలిపారు.
తెలంగాణ రాష్ట్రం, గద్వాల నియోజకవర్గం అన్ని రంగాలలో దినదిన అభివృద్ధి చెందాలి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు



జీవించాలని మనస్పూర్తిగా స్వామివారిని కోరుకోవడం జరిగినది.
ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, డిసిసి జిల్లా అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజశేఖర్ మాజీ కౌన్సిలర్ నరహరి గౌడ్, సర్పంచు నాగేష్, మాజీ ఎంపీటీసీ ఆనంద్ గౌడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు, నాయకులు ఉరుకుంద మైలగడ్డ చంద్రశేఖర్, మాల శ్రీనివాసులు, కిరణ్ నవీన్ రెడ్డి , జంబువెంకటేష్, నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం గ్రామంలో డ్రైనేజీ పనులకు శ్రీకారం

అన్నారం గ్రామ సర్పంచ్ లావణ్య రామకృష్ణ

**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 15:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం అన్నారశీ గ్రామపంచాయతీ నిధులతో అన్నారం గ్రామంలోని 3వ వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామ ప్రజల పారిశుధ్య సమస్యలను పరిష్కరించేందుకు చేపట్టిన ఈ పనులతో మురుగు నీటి సమస్యకు పరిష్కారం లభించనుందని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీఓ జయంత్ రెడ్డి హాజరై డ్రైనేజీ పనులను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ లావణ్య రామకృష్ణ, ఉప సర్పంచ్ వి. శివశంకర్ యాదవ్, గ్రామ రెవెన్యూ సహాయకుడు రాఘవేంద్ర, 5వ వార్డు సభ్యుడు జి. పవన్ కుమార్, 2వ వార్డు సభ్యుడు జి. శ్రీశైలం యాదవ్, 4వ వార్డు సభ్యుడు ఎం. గౌరీ శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..



## బొప్పారంలో పౌష్టికాహారంపై అవగాహన..



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల పరిధిలోని బొప్పారం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ షేక్ రహమతుల్లా ఆధ్వర్యంలో పౌష్టికాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ షేక్ రహమతుల్లా మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించి, బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. రోజువారీ ఆహారంలో చిరుధాన్యాలు, పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను చేర్చుకోవాలని సూచించారు.
హెల్త్ క్యాంపులో భాగంగా తల్లులకు ఆరోగ్య పరిరక్షణ, పిల్లల ఆరోగ్యం, పౌష్టికాహారంపై ఆరోగ్య సూత్రాలను వివరించారు.
ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ కే. సత్యవతి మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యానికి పౌష్టిక విలువలు కలిగిన సమతుల్య ఆహారం ఎంతో అవసరమన్నారు. ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు, పాలు, పప్పు దినుసులు తదితర పోషకాహార పదార్థాలను నిత్య ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రేణుక, పాఠశాల ఉపాధ్యాయురాలు శిరీష, అంగన్వాడీ టీచర్ నాగమణి, హెల్త్ హెచ్‌వీ జ్యోతి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, గ్రామదీపిక, తల్లులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రోస్టర్ పాయింట్ల రద్దు కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ



**సి కె న్యూస్ మెదక్ జిల్లా ప్రతినిధి** రోస్టర్ పాయింట్ల రద్దు కోరు తు అక్టోబర్ 10న ఉస్మానియా యూనివర్సిటీలో'మాల విద్యార్థి గర్జన': రోస్టర్ పాయింట్ల వల్ల మాల విద్యార్థులకు, ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా, ఆ రోస్టర్ పాయింట్లను రద్దు చేసేంత వరకు పోరాడాలని రోస్టర్ పాయింట్ల వ్యతిరేక పోరాట సమితి పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా మెదక్ లో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాల సామాజిక వర్గానికి ఉద్యోగ ,ఉపాధి, రాజకీయ ,రంగాలలో అన్యాయమైన విధానాలను అనుసరిస్తూ తీసుకున్న నిర్ణయాలకు మాల సామాజిక వర్గానికి తీరని అన్యాయం జరిగిందని రోస్టర్ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది అక్టోబర్ 10న ఉస్మానియా యూనివర్సిటీలో మాల విద్యార్థి గర్జన లో రాష్ట్ర వ్యాప్తంగా మాలలు అందరూ ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించబోయే 'మాల విద్యార్థి గర్జన'విజయవంతం చేయాలని కోరారు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మెదక్ పట్టణంలో జెన్ జీ (+వఅ౹ ౹) విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది.
పాల్గొన్న ప్రముఖులు మరియు విద్యార్థులు:
ప్రశాంత్(అడ్వకేట్), ఎల్లేశం (మాజీ సర్పంచ్), శాంతి కుమార్, ప్రవీణ్, అశోక్ , చింటూ , భూమేష్, సందీప్, శ్రావణ్ , నాగేష్ , దివాకర్ , రూబెన్ , దానియేలు ఇతర నాయకులు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## షేక్ సైదుల్‌కు అభినందనలు.





**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 15.** వలిగొండ మండలం మొగిలిపాక గ్రామానికి చెందిన శ్రీ షేక్ సైదుల్ యాదాద్రి భువనగిరి జిల్లా తుర్క కాశ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర తుర్క కాశ సంఘం అధ్యక్షులు షేక్ బడే సాహెబ్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర అల్పసంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ చైర్మన్ మహమ్మద్ ఒబైదుల్లా కొత్వాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మొగిలిపాక గ్రామ ఉప సర్పంచ్‌గా ప్రజాసేవతో పాటు జిల్లా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో తుర్క కాశ ఉపాధ్యక్షులు షేక్ షరీఫ్, ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రహీమ్, జిల్లా అధ్యక్షులు షేక్ కరీమ్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.




## కమలారెడ్డిగా రమ్యకృష్ణ..

నటి రమ్యకృష్ణ మరో పవర్ఫుల్ పాత్రతో ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యారు. మంచు మనోజ్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న 'డేవిడ్ రెడ్డి'లో ఆమె కమలారెడ్డి పాత్రలో కనిపించనున్నారు. నేడు ఆమె పుట్టినరోజు సందర్భంగా టీమ్ పవర్ఫుల్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ లుక్ సినిమాలో ఆమె పాత్ర ఎంత పవర్ఫుల్లా ఉంటుందో చెబుతోందని మంచు మనోజ్ పోస్ట్ పెట్టారు. ఆమెతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. హనుమారెడ్డి దర్శకత్వంలో రానున్న సినిమాలో మారియా ర్యాబోషాప్కా కథానాయికగా కనిపించనున్నారు. 1897, 1920ల మధ్య బ్రిటిష్ కాలంనాటి నేపథ్యంలో దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాలో సముద్రఖని, రమ్యకృష్ణ కీలక పాత్రలు పోషిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది.



## ప్రేమనుంచి మరణ రహస్యానికి ఇమ్మోర్టల్..!

సంగీత దర్శకుడిగా, నటుడిగా టాలీవుడ్ మరియు కోలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జీవీ ప్రకాష్ కుమార్ నటిస్తున్న తాజా చిత్రం 'ఇమ్మోర్టెల్'. తాజాగా సినిమాకు సంబంధించిన తెలుగు ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. మారీయప్పన్ చిన్న దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఇప్పటికే తమిళంలో విడుదలై ఘనవిజయం సాధించగా తాజాగా తెలుగులో సెప్టెంబర్ 19న విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రంలో కాయదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తోంది. సినిమాకు సామ్ సి.ఎస్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ ట్రైలర్ చూస్తే.. ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతుంది. ప్రారంభంలో జీవీ ప్రకాష్ కుమార్, కాయదు లోహర్ మధ్య లవ్ స్టోరీగా అనిపించినా, తర్వాత కథ పూర్తిగా ఒక రహస్యమైన మలుపు తిరుగుతుంది. చిత్రంలో కథాంశం మరణం లేని ఒక రహస్య వ్యక్తి చుట్టూ తిరుగుతున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. సామ్ సి.ఎస్ అందించిన నేపథ్య సంగీతం, విజువల్స్ ప్రేక్షకులను భయపెడుతూనే, సినిమాపై భారీ అంచనాలను పెంచుతున్నాయి.

## హాట్ స్టార్!


పూజా హెగ్డే

# ఎమ్మెస్ సుబ్బులక్ష్మిగా రష్మిక

ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసురాలు ఎం.ఎస్.సుబ్బులక్ష్మి జీవిత కథని తెరపైకి తీసుకురాబోతున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. నేడు ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన విడుదలైంది. ఇందులో సుబ్బులక్ష్మి పాత్రలో రష్మిక నటించనున్నట్టు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'ఎం.ఎస్. సుబ్బులక్ష్మి అమ్మ' పేరుతో ఈ బయోపిక్ రూపొందనుంది. సుబ్బులక్ష్మి 116వ జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 16న ఈ బయోపిక్‌ను ప్రారంభించనున్నట్టు నిర్మాతలు తెలిపారు. చైన్నై వేదికగా గ్రాండ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నారు. కార్యక్రమానికి అగ్రకథానాయకుడు కమల్ హాసన్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఇక ఈ ప్రతిష్ఠాత్మక సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా.. అనిరుధ్ సంగీతం అందించనున్నారు. ఈ బయోపిక్‌లో మొదట సాయిపల్లవి, రుక్మిణీ వసంత్, కీర్తిసురేశ్ పేర్లు వినిపించాయి. చివరికి రష్మికను ఫైనల్ చేశారు. ఎంఎస్ సుబ్బులక్ష్మి పాత్ర కోసం రష్మిక.. ఇప్పటికే లుక్ టెస్ట్ కూడా చేయించుకున్నారు.




## చరణ్ లాకెట్ ఇప్పటికీ నా మెడలోనే..

'ది ప్యారడైజ్' అంటూ మరో యాక్షన్ సినిమాతో ప్రేక్షకులను పలకరించనున్నారు దర్శకుడు శ్రీకాంత్ ఓదెల. నాని హీరోగా తెరకెక్కిన సినిమా సెప్టెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో శ్రీకాంత్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. గతంలో తాను రంగస్థలం సినిమా షూటింగులో రామ్ చరణ్‌ను చాలా ఇబ్బంది పెట్టినట్టు చెప్పారు. "రంగస్థలం' సినిమాకు నేను అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్నా. కాస్ట్యూమ్స్, షూటింగ్ సమయంలో చరణ్‌ను చాలా ఇబ్బంది పెట్టాను. తెల్లవారుజామున 3.30కు నిద్రలేపేవాడిని. అయినా ఒక్కమాట కూడా అనలేదు. చిత్రీకరణ పూర్తయిన తర్వాత ఆయన నాకు ప్రత్యేక బహుమతి ఇచ్చారు. ఆ సినిమా మొత్తం ఆయన మెడలో ఉన్న హనుమంతుడి లాకెట్ నాకు ఇచ్చారు. 'ఇకపై ఇది నువ్వు వేసుకో' అని అన్నారు. ఆరోజు నుంచి ఇప్పటి వరకూ ఆ లాకెట్ నా మెడలో నుంచి తీయలేదు" అని చెప్పారు. ఇక 'ది ప్యారడైజ్ గురించి మాట్లాడుతూ.. నాని కెరీర్లో ఇప్పటి వరకూ ఇలాంటి భావోద్వేగ సినిమాను చేయలేదని తెలిపారు. ఈ సినిమాలో నాని ఇంట్రో సీన్ అంటే ఎంతో ఇష్టమని చెప్పారు.





## సేతుపతి వ్యాఖ్యల వివాదం.. తెరదించిన 'స్టార్ విజయ్'

తమిళ బిగ్బాస్ 10వ సీజన్‌లో హోస్ట్ విజయ్ సేతుపతి ఇటీవల చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారి తీసిన విషయం తెలిసిందే. తాజాగా దీనిపై బిగ్ బాస్ ప్రసారం చేసే 'స్టార్ విజయ్' టీవీ క్లారిటీ ఇచ్చింది. ఆయన మాటలు ఎవరినీ ఉద్దేశించినవి కాదని స్పష్టం చేస్తూ నోట్ విడుదల చేసింది. బిగ్ బాస్ రియాలిటీ షో కేవలం వినోదం కోసమేనని పేర్కొంది. ఇందులోని సంభాషణలు ఆ షోకు మాత్రమే పరిమితమని.. వీటిని వర్తమాన వ్యవహారాలతో ముడిపెట్టొద్దని విజ్ఞప్తి చేసింది. అసలేం జరిగిందంటే.. కోలీవుడ్ అగ్ర కథానాయకుడు విజయ్ సేతుపతి ఈ సీజన్‌కు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఆయన కంటెస్టెంట్ల గేమును ఉద్దేశిస్తూ మాట్లాడే క్రమంలో కొన్ని కామెంట్స్ చేశారు. 'సాధ్యంకాని హామీలివ్వడం, సమస్యల నుంచి తప్పించుకునేందుకు ప్రతిపక్షాన్ని నిందించడం నాయకుడి లక్షణం కాదు' అని అన్నారు. ఈ కామెంట్స్ కోలీవుడ్‌తోపాటు రాజకీయ వర్గాల్లోనూ దుమారం రేపాయి. ఇవి తమిళనాడు సీఎం విజయ్‌ని ఉద్దేశించి అన్నారంటూ టీవీకే పార్టీ నేతలు విజయ్ సేతుపతిని విమర్శిస్తున్నారు. తాజాగా 'స్టార్ విజయ్' టీవీ ప్రకటనతో ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పడుతుందేమో చూడాలి.



## ఓటీటీలో 'హుషారు పిట్టలు'

సినిమా పరిశ్రమలో చిన్న చిత్రంగా విడుదలై, బాక్సాఫీస్ వద్ద భారీ ప్రభంజనం సృష్టించిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'హుషార్ పిట్టలు'. ఇప్పుడు ఈ సినిమా డిజిటల్ రంగంలోనూ అదే జోరు కొనసాగిస్తోంది. థియేటర్లలో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుని బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న చిత్రం, ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో అధికారికంగా స్ట్రీమింగ్ ప్రారంభించుకుంది. థియేటర్లలో సినిమాను చూడలేకపోయిన సినీ ప్రియులు, ప్రస్తుతం ఓటీటీలో చూసేందుకు అమితాసక్తి కనబరుస్తున్నారు. కేవలం యూత్‌ను మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రేక్షకులను, కుటుంబాలను ఆకట్టుకునేలా అద్భుతమైన భావోద్వేగాలు, వినోదాత్మక అంశాలతో చిత్రాన్ని తెరకెక్కించారు. అన్షు, వాసవి గణేషన్ జంటగా నటించిన సినిమాలో ప్రతి ఒక్కరూ రిలేట్ చేసుకునేలా రియలిస్టిక్ సన్నివేశాలుంటాయని చిత్ర యూనిట్ తెలిపింది. రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించగా, పద్మ అమ్మ మరియు బీవీజీ స్టూడియోస్ సహకారంతో ఇది ప్రేక్షకుల ముందుకు వచ్చింది. వినూత్న కథాకథనాలతో చిత్రాన్ని బిక్షు తెరకెక్కిస్తే.. సురేష్ ఏషియన్ ఫిలింస్ థియేటర్లలో ఘనంగా విడుదల చేసింది.

## అనుమానమే ఆయుధం.. నవ్వులే టార్గెట్!



యువతను విపరీతంగా ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టించిన 'డీజే టిల్లు' చిత్ర దర్శకుడు విమల్ కృష్ణ ఇప్పుడు మరో డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. టాలెంటెడ్ హీరో రాగ్ మయూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'అనుమాన పక్షి'. తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను విపరీతంగా పెంచేసింది. ట్రైలర్‌ను గమనిస్తే.. హీరో పాత్రలోని 'అనుమానం' అనే బలహీనత చుట్టూ కథ ఎంతో ఆసక్తికరంగా, నవ్వులు తెప్పించేలా నడుస్తుందని స్పష్టమవుతోంది. ప్రతి చిన్న విషయానికి అనుమానపడే వ్యక్తిగా రాగ్ మయూర్ అద్భుతమైన హావభావాలతో కడుపుబ్బా నవ్విస్తున్నారు. కేవలం కామెడీ మాత్రమే కాకుండా ఇందులో మంచి క్రైమ్ థ్రిల్లర్, డార్క్ కామెడీ ఎలిమెంట్స్ జోడించినట్లు ట్రైలర్ చెప్పకనే చెబుతుంది. చిత్రంలో రాగ్ మయూర్ సరసన మెరిన్ ఫిలిప్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ప్రిన్స్ సెసిల్, బ్రహ్మాజీ, అజయ్‌వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. చిలకా ప్రొడక్షన్స్ సమర్పణలో రాజీవ్ ఈ ప్రాజెక్టు నిర్మిస్తుండగా, శ్రీచరణ్ పాకాల అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. వైవిధ్యమైన కథాకథనాలతో వస్తున్న 'అనుమాన పక్షి' సినిమా సెప్టెంబర్ 18న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. డీజే టిల్లులాంటి మాస్ ఎంటర్‌టైనర్ తర్వాత విమల్ కృష్ణ ఈసారి ఎలాంటి వినోదాన్ని పంచబోతున్నారోనని సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.